# సీఎం కేసీఆర్ ప్రకటనపై సర్వత్రా హర్షం

- సీఎం కేసీఆర్, ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు
- బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటూ నినాదాలు
- కొప్పులను గెలిపించుకోవాలని పార్టీలకతీతంగా పిలుపు



గొల్లపల్లి: సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్



ధర్మపురి: కేసీఆర్, ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దళిత సంఘాల నాయకులు



ధర్మారంలో సీఎం కేసీఆర్ ,మంత్రి కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దళిత సంఘ నాయకులు

ధర్మపురి రూరల్, నవంబర్ 3: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం అంతటికీ దళితబంధు పథకాన్ని ఒకేసారి వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్దకు ర్యాలీగా చేరుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. దళిత సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం నియోజకవర్గంలోని దళితులందరికీ ఒకేసారి వర్తింపజేయడం హర్షణీయమన్నారు. ఈ ప్రకటన దళితుల పాలిట వరం అని కొనియాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఈశ్వర్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులున్నారు.

పెగడపల్లి, నవంబర్ 3: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం మండల పార్టీ, దళిత సంఘాల నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం పాలాభిషేకం చేశారు. దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, మండల అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, విండో చైర్మన్లు భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, సర్పంచులు శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, బాబుస్వామి, నాయకులు సురేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, స్వామి, రాజశేఖర్‌గౌడ్, ప్రదీప్, లక్ష్మీరాజం, కరుణాకర్, మల్లారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, సుధాకర్, దుర్గాప్రసాద్, మల్లేశం, చందు, నర్సయ్య, రాజయ్య, సురేశ్, వినోద్, రాజు, అంజయ్య తదితరులున్నారు.

వెల్గటూర్, నవంబర్ 3: వెల్గటూర్, ఎండపల్లి మండల కేంద్రాల్లో సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి దళిత సంఘ నాయకులు ముల్కాల్ల గంగారాం, మూగల సత్యం, కూచనపల్లి రవి, కొప్పుల సురేశ్ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జుపాక కుమార్, కొప్పుల విద్యాసాగర్, మేర్గు కొమురయ్య, గంగుల నగేశ్, బాలసాని రవి, అనుమల తిరుపతి, రామిల్ల సనీల్, అల్లం దేవక్క, తరాల్ల వీరమ్మ, కూనమల్ల లింగయ్య, బోగ రాజయ్య, రామిల్ల వినోద్, బచ్చల కుమార్, కొప్పుల ప్రసాద్, పూదరి రాజేందర్, గాజుల భానేశ్, కొప్పుల విజయ్, కొత్త హరీశ్, పులి ఎల్లయ్య, అల్లునూరి సతీశ్, గౌరి తిరుపతి, తరాల్ల తిరుపతి, కల్లు నారాయణ, గంధం నాగరాజు, తరాల్ల శేఖర్, చిలువేరి తిరుపతి, కండ్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 3: గొల్లపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు శుక్రవారం పాలాభిశేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, వెంకటేశ్, రాకేశ్, శ్రీనివాస్, నరేశ్, చందు పాల్గొన్నారు.

ధర్మారం, నవంబర్ 3: బీఆర్ఎస్ ఎస్సీ విభాగం, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు ధర్మారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ కటౌట్లకు పాలాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ ప్రకటనను స్వాగతిస్తున్నామని వారు ప్రకటించారు. పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుటామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు భారత స్వామి, ఆర్‌బీఎస్ మండల సభ్యుడు పాక వెంకటేశం, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు దేవి రాజలింగయ్య, దేవి నళినీకాంత్, దేవి రాజేందర్, గంధం నారాయణ, దేవి వంశీకృష్ణ, కుంటాల నర్సయ్య, శాతరాజుల సుమన్, దాసరి స్వామి, పాటకుల బుచ్చిరాములు, బొడ్డు రాములు, బండి సురేశ్, మద్దునాల వెంకటేశ్, దేవి లావణ్య, కాంపల్లి అపర్ణ, బొల్లి నందం, కొండ్ర రాజేందర్, దేవి పవన్ కుమార్, సుంచు మల్లేశం, బొల్లి శశిధర్, సుంచు ప్రశాంత్, పెర్క భానేశ్, కనకం అంజయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, నవంబర్ 3: ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతుండగా తాజాగా శుక్రవారం ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ తన అనుచరులు దాదాపు వంద మందితో కలిసి మంత్రి ఈశ్వర్ సమక్షంలో ధర్మపురిలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఏడు దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో డీసీసీ యూత్ కార్యదర్శి ఆవుల వేణు, ఆవుల వెంకటేశ్, సతీశ్, కనుకట్ల సుజాత, శ్రీనివాస్‌రెడ్డి, పాలమాకుల ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరికొండ మహంకర్, దామరపల్లి మనోజ్, సతీశ్, అనిల్, శేఖర్, నరేశ్ పాల్గొన్నారు.

## మహిళా పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

పెగడపల్లి, నవంబర్ 3: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రంలో అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోనే మొదటి సారిగా నూతనంగా పెగడపల్లిలో 260 నంబర్ పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల కమిషన్ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఫారూఖ్ తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రంలో మొత్తం 462 మంది ఓటర్లు ఉండగా, 235 మంది మహిళలు ఉన్నారని, వీరంతా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ సూచించారు. ఇందులో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గిర్దావార్ శ్రీనివాస్, సెర్ప్ ఏపీఎం సమత, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సర్వేయర్ తిరుపతి, బీఎల్వోలు, వీవోఏలు తదితరులున్నారు.

## ఎల్లాపూర్ వాసికి ఓయూ డాక్టరేట్

పెగడపల్లి, నవంబర్ 3: ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బొల్లం అశోక్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందాడు. భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన అశోక్ ట్రాన్స్‌ఫోర్ట్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్‌పై పరిశోధన చేసినందుకు డాక్టరేట్‌ను సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా గురువారం రాత్రి ఓయూ వైస్ ఛాన్సలర్ డీ రవీందర్, రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అశోక్ డాక్టరేట్ పట్టాను అందుకొన్నారు. అశోక్‌కు డాక్టరేట్ పట్టా అందుకోవడంపై గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్ పంపిణీ

గొల్లపల్లి, నవంబర్ 3: తిర్మాపూర్ పీడీ, రంగధామునిపల్లి గ్రామాల్లోని గొర్రెలు, మేకలకు ప్రభుత్వం నుంచి ఉచితంగా వచ్చిన పీపీఆర్ వ్యాక్సిన్ వేసినట్లు మండల పశువైద్యాధికారి రవీందర్ తెలిపారు. వ్యాక్సినేషన్ తీరును జిల్లా పశువైద్య పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బోనగిరి నరేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందిని వివరాలు అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మదన్‌మోహన్, మథిన్, సంధ్య, రవీందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా శంకర్

జగిత్యాల, నవంబర్ 3: బహుజన సమాజ్‌వాద్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడిగా రాయికల్ పట్టణానికి కాయితి శంకర్‌ను నియమిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మద్దెల నారాయణ, రాష్ట్ర నాయకులు పుప్పాల లింబాద్రిగౌడ్, ధర్మపురి అభ్యర్థి నక్క విజయ్ కుమార్, జగిత్యాల అభ్యర్థి బల్కం మల్లేశ్ యాదవ్, ధర్మపురి అధ్యక్షుడు కూచనపెల్లి శ్రీనివాస్, వెల్గటూర్ మండలాధ్యక్షుడు బచ్చల స్వామి, ధర్మారం అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 3: మెట్‌పల్లి మండలం ఏఎస్సార్ తండా, ఆత్మనగర్ గ్రామాల్లో సెర్ప్(ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీటీ సీఎస్ ఉమాపతి శుక్రవారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం విమోచన, సీసీ శ్రీనివాస్, ఏఈఓలు భూమేశ్, సాగర్, వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

మల్యాల, నవంబర్ 3: మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో, ముత్యంపేట, లంబాడిపల్లి, తాటిపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడీఏ చంద్రప్రకాశ్, ఐకేపీ ఏపీఎం చిన్నరాజయ్య, ప్యాక్స్ సీఈవో మిట్టపల్ల గోవర్ధన్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో బీఆర్ఎస్ ప్రచారం



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 3: జగిత్యాల పట్టణంలోని 20వ వార్డులో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు తోడుగా ఎమ్మెల్యే భార్య రాధిక, కూతురు హార్థిక సైతం వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గడిచిన ఐదేండ్లలో జగిత్యాల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు గోగ చిన్న, జీఆర్, సిరిపురం మహేందర్, మ్యానపురి శ్రీనివాస్, సర్వేశ్వర్, గడ్డం శ్రీనివాస్‌గౌడ్, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.